క్లుప్తంగా

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జగదీశ్‌రెడ్డి


జగదీశ్‌రెడ్డి

కందుకూరు: టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం రాచులూరుకు చెందిన జగదీశ్ రెడ్డి నియమితులయ్యారు. ఆదివారం ఆ పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించినందుకు అధ్యక్షుడితో పాటు చంద్రబాబునాయకుడికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

గడ్డం సీతారెడ్డికి అభినందనల వెల్లువ


సీతారెడ్డికి బొకే అందజేస్తున్న తీగల అనితారెడ్డి

మహేశ్వరం: తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలిగా ఎన్నికైన చెవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి సతీమణి సీతారెడ్డిని ఆదివారం జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం, బొకె అందజేసి అభినందనలు తెలిపారు.
మీర్‌పేట్ కార్పొరేషన్ బీఆర్‌ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వంటేరు నర్సింహారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, ప్రేమ్ చంద్రారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, శ్రవణ్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.

'స్ఫూర్తి'లో ఓరియంటేషన్ డే



మాట్లాడుతున్న వక్తలు

బడంగ్‌పేట్: నాదర్‌గుల్ స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజీలో ఈ ఏడాది మొదటి సంవత్సర విద్యార్థులకు, తల్లి,దండ్రులకు ఓరియంటేషన్ డే ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు సాయికుమార్, మాధవరెడ్డి మాట్లాడుతూ కాలేజీలో లభించే వివిధ సదుపాయాల గురించి తెలిపారు. ఆపిల్ ల్యాబ్ గురించి వివరించారు. డీన్ గాయత్రి విద్యార్థులకు విద్యాసంవత్సరం గురించి చెప్పారు. ఇంజనీరింగ్‌లో కష్టపడితే వచ్చే విజయాలను గురించి పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలేజీ చైర్మన్ చలమారెడ్డి, కార్యదర్శి ఎస్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

చిన్నారులకు అండగా చిగురింత నర్సింహారెడ్డి


చిన్నారులకు చేయూతనందిస్తున్న నర్సింహారెడ్డి

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ సాయిరాం నగర్ కాలనీలో ఇటీవల తల్లి తండ్రులను కోల్పోయి అనాథలుగా ముగ్గురు చిన్నారులు మిగిలారు. విషయం తెలుసుకున్న నగర పంచాయితీ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి ఆదివారం పరామర్శించారు. రూ.25వేలు సాయం అందజేశారు. సీపీఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో జంగాచారి, యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు సుభాన్‌యాదవ్, మల్లేశ్, ఆనంద్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చిన్న, యాతం మహేందర్, శివ, రజినికాంత్, భాస్కర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నల్లపోచమ్మ, ఆదిమైసమ్మ బోనాలు


బోనాలతో తరలివెళ్తున్న మహిళలు, పాల్గొన్న సర్పంచ్

కందుకూరు: మండల పరిధిలోని నేదునూరులో ఆదివారం నల్ల పోచమ్మ, ఆదిమైసమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాల నడుమ మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సర్పంచ్ రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ శమంతప్రభాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, పంచాయతీ పాలక వర్గం ఏర్పాట్లు చేసింది.

రానున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే

విద్యాశాఖ మంత్రి పి సబితారెడ్డి

మహేశ్వరం: బీఆర్‌ఎస్‌ను ఎదుర్కొనే దమ్ము ప్రతిపక్షాలకు లేదని, రానున్నది తమ ప్రభుత్వమేనని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సిరిగిరిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మీర్‌పేట్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి సబిత మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్శితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారన్నారు. నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా బీఆర్‌ఎస్ గెలుపు తథ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో మహేశ్వరం గడ్డపై గులాబి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మంత్రి సబితమ్మపైనా, పార్టీపైనా ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయనటువంటి అభివృద్ధి, సంక్షేమం సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపునిచ్చి గౌరవిస్తామన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో సిరిగిరిపురం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కె పర్వతాలు, సీనియర్ నాయకులు కొనింటి యాదయ్య, రమేశ్, లింగమయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిరిగిరిపురం బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాములు, మాజీ సర్పంచ్ తడకల పోచయ్య, సురేష్ గౌడ్, వినోద్, వెంకటరమణారెడ్డి, లక్ష్మారెడ్డిలు పాల్గొన్నారు.


మహేశ్వరం: బీఆర్‌ఎస్‌లో చేరుతున్న సిరిగిరిపురం కాంగ్రెస్ నాయకులు


కందుకూరు: మంత్రి సమక్షంలో పార్టీలో చేరిన వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు

కేసీఆర్ నేతృత్వంలో ప్రజారంజక పాలన...

కందుకూరు: సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణలో ప్రజారంజక పాలన నడుస్తుందని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి కొనియాడారు. జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్‌ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ డి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని సాయిరెడ్డిగూడ, ముచ్చర్ల, దెబ్బడగూడ, బేగంపేట గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన పలువురు మంత్రి క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి మంత్రి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్‌ఎస్‌కు విశేష ఆధరణ లభిస్తుందన్నారు. బీఆర్‌ఎస్ చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారన్నారు. తనపై నమ్మకం ఉంచి స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్న వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజల అభ్యున్నతికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచులు గోవర్ధన్, రాంచంద్రారెడ్డి, మహేశ్, ఎంపీటీసీ ఇందిరాదేవేందర్, సీనియర్ నాయకుడు అంజయ్యగౌడ్ పాల్గొన్నారు.

'అవేర్' సేవలు అభినందనీయం

దుబ్బచర్ల సర్పంచ్ ఏరువా స్లీవారెడ్డి

మహేశ్వరం: గ్రామీణా పేదలకు అవేర్ సంస్థ నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని దుబ్బచర్ల సర్పంచ్ ఏరువా స్లీవారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం దుబ్బచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో వీ9, గ్లోబల్ ఐకేర్ కంటి ఆసుపత్రి వైద్యుల సహకారంతో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు పలు రకాల వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతీ ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనారోగ్య సమస్యలున్నవారు వెంటనే వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య రక్షణకు ప్రతి రోజు వాకింగ్, యోగ,, ధ్యానం, వ్యాయామం అవసరమన్నారు. ఈ పరీక్షలో 185 మందికి కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవేందర్, ఎంపీటీసీ సభ్యురాలు సువర్ణమ్మ, వార్డు సభ్యులు అవేర్ సంస్థ కార్యనిర్వాహక అధికారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


వైద్య శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేత


ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: రావిచేడ్ గ్రామానికి చెందిన మల్లుంకార్ పెంటాజీ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడనే విషయాన్ని ఎంపీటీసీ గోపాల్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లాడు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ వెంటనే, సీఎం సహాయ నిధి నుంచి రూ.5 లక్షల ఎల్‌వోసీని కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం బాధితుడికి నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్: ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని, జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మైసిగండి గ్రామంలోని తుల్జాభవానీ ఆలయం వద్ద, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో, రూ.1.50 లక్షల నిధులతో ఏర్పాటు చేయనున్న ఐమాక్స్ లైట్ల ఏర్పాటుకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ఆధ్యాత్మికతో మానసిక ప్రశాంతత నెలకొంటుందని, ఆలయాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తులసీరాంనాయక్, మాజీ ఎంపీటీసీ సక్రి, ఉప సర్పంచ్ రాజారాం, దుద్యానాయక్, ఛత్రునాయక్, జవహర్‌లాల్, హీరాసింగ్ పాల్గొన్నారు.


ఐమాక్స్ లైట్ల ఏర్పాటు పనులను ప్రారంభిస్తున్న దశరథ్‌నాయక్

తహసీల్దార్‌కు ఘన సన్మానం


తలకొండపల్లిలో తహసీల్దార్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ నిర్మల

తలకొండపల్లి: మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌ను, ఎంపీపీ తిర్మణి నిర్మలశ్రీశైలంగౌడ్ శనివారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. తలకొండపల్లి మండల తహసీల్దార్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తహసీల్దార్‌గా కె.వి రంగారెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీతో పాటు, గౌడసంఘం తాలూకా కన్వీనర్ మొక్కురాల అశోక్‌గౌడ్, ఎంపీటీసీలు, అధికారులు, నాయకులందరు పూలమాలలు, శాలువా కప్పి తహసీల్దార్‌ను సన్మానించారు. ఉద్యోగరీత్యా వివిధ గ్రామాలు, జిల్లాలు మారాల్సివస్తోందని ఎంపీపీ పేర్కొన్నారు. నిజాయితీగా పని చేస్తూ, సకాలంలో ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించినట్‌లైతే ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారని చెప్పారు. ఎంపీటీసీల సంఘం మండలాధ్యక్షుడు రమేష్, శ్రీశైలంగౌడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బాలికల ఉన్నత పాఠశాలలో ఓటు నమోదు, మార్పులు, చేర్పులపై ఆదివారం బూత్ లెవల్ అధికారులు నిర్వహించిన కార్యక్రమంలో, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులందరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ప్రత్యేక ఓటరు సవరణలో భాగంగా, వచ్చే నెల 2, 3వ తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలు ఏర్పాటు చేస్తారని తెలిపారు. మార్పులు చేర్పులకు సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, రాజేశ్, భానుకిరణ్, రవి, విజయ్ రాథోడ్, శ్రీకాంత్, మహేశ్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.


ఓటరు నమోదులో పాల్గొన్న నాయకులు, అధికారులు

సేవా కార్యక్రమాలే లయన్స్‌క్లబ్ లక్ష్యం

జిల్లా చైర్మన్ జూలూరి రమేశ్


అన్నదానం ప్రారంభిస్తున్న జూలూరి రమేశ్

ఆమనగల్లు: సేవా కార్యక్రమాలే లయన్స్‌క్లబ్ లక్ష్యమని జిల్లా చైర్మన్ జూలూరి రమేశ్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్‌క్లబ్‌లు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఆదివారం వీల్స్ ఆన్ మీల్స్ భాగంగా లయన్ కొత్త శంకరయ్య స్మారకార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జూలూరి రమేశ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల నిర్వహణలో ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆదర్శంగా నిలిచిందన్నారు. లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్‌లు బికుమాండ్ల యాదయ్య, అర్థం మనోహర్, చంద్రశేఖర్, కసిరెడ్డి రాంరెడ్డి, పీఆర్‌ఓ పాషా, కోశాధికారి కొర్వి వెంకటయ్య, సభ్యులు రాంరెడ్డి, కొండల్‌రెడ్డి, పాపిశెట్టి రాము, పాండురెడ్డి, బికుమాండ్ల వెంకట్, నిర్వాహకులు సాయికళ్యాణ్, సాయికృష్ణ పాల్గొన్నారు.

సేవే లక్ష్యంగా పద్మశాలి సంఘం

ఎమ్మెల్సీ ఎల్ రమణ

హుడాకాంప్లెక్స్: సేవే లక్ష్యంగా ఎల్బీనగర్ పద్మశాలి సంఘం 20 ఏళ్లగా విశేష సేవలు అందిస్తుందని ఎమ్మెల్సీ ఎల్ రమణ అన్నారు. ఆదివారం సరూర్‌నగర్ డివిజన్ హుడా కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలి సంఘం నూతన కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్ రమణ మాట్లాడుతూ పేదలకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. సభ్యులంతా పరస్పరం సహకరించుకుంటూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీతారామాంజనేయులు, పున్న గణేష్, గడ్డం లక్ష్మినారాయణ, రవితేజ, విశ్వేశ్వర్, రమేశ్, రవీందర్, జిల్లా జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.


పద్మశాలి సంఘం భవనం ప్రారంభిస్తున్న రమణ

బీజేపీ ఆత్మీయ సమ్మేళనం


మాట్లాడుతున్న అందెల శ్రీరాములు యాదవ్

బడంగ్‌పేట్: నాదర్‌గుల్ గ్రీన్ హోమ్స్ కాలనీవాసులతో కార్పొరేటర్ నిమ్మల సునిత ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ముఖ్యులుగా బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ గ్రీన్ హోమ్స్ కాలనీకి డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షాకాలంలో ముంపునకు గురవుతుందన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే కాలనీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టేలా గ్రామాలు, కాలనీలు ఏకం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.


బడంగ్‌పేట్: సీతా ఎవెన్యూ కాలనీవాసులతో మేయర్ పారిజాత

బడంగ్‌పేట్‌లో..

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్‌లో సీతా ఎవెన్యూ కాలనీవాసులతో ఆదివారం బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే డ్రైనేజీ, ఎలక్ట్రికల్ సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, బాల్ నింగని జంగయ్య, గొరిగె శ్రీశైలం, నరహరిగౌడ్, సుధాకర్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

రాజ్యాధికారమే ధ్యేయం

ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బొల్ల యాదగిరి


ఎన్నికైన సత్యానికి ధ్రువపత్రం అందజేస్తున్న యాదయ్య

తలకొండపల్లి: రాజ్యాధికారం లక్ష్యంగా ముదిరాజ్‌లు పనిచేయాలని ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు బొల్ల యాదగిరి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని దేవుని పడకల్‌లో ముదిరాజు సంఘం మండలాధ్యక్షుడు బొల్ల యాదగిరి సమక్షంలో మండల ఉపాధ్యక్షుడిగా సత్యాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సత్యాన్ని సన్మానించి ధ్రువపత్రాన్ని అందజేశారు. అనంతరం యాదగిరి మాట్లాడుతూ ముదిరాజుల ఆర్థికాభివృద్ధికి రూ.1,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి వారి ప్రగతికి తోడ్పాటు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పరంగా అందుతున్న సబ్సిడీ పథకాలను ముదిరాజులతో పాటు, మత్స్యకారులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల పరిధిలోని మత్స్యకారుల సొసైటీలన్నీ ముదిరాజు సంఘాల నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రామస్వామి, జంగయ్య, వెంకటయ్య, శ్రీరాములు, కృష్ణయ్య, నరసింహా, లక్ష్మయ్య, సత్యం, వెంకటేశ్, యాదయ్య, రవి, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద ఇంటి నిర్మాణానికి చేయూత

తలకొండపల్లి: నిరుపేద ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశు చేయూత నందించాడు. లింగరావుపల్లికి చెందిన అంజయ్య ఇటీవల నూతన ఇంటి నిర్మాణం చేపట్టాడు. డబ్బులు లేకపోవడంతో మధ్యలోనే నిలిపి వేశాడు. మండల కో ఆప్షన్ ఇమ్రాన్ సహకారంతో విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ వెంకటేష్ ఆదివారం ట్రస్టు సభ్యులచే అంజయ్య ఇంటి నిర్మాణానికి సిమెంట్, స్టీల్, ఇసుక, కాంక్రీట్, తదితర మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసురెడ్డి, సర్పంచ్ ఎల్లమ్మ, తిరుపతయ్య, ఉప సర్పంచ మణికంఠ, బ్లడ్ క్యాంపు చైర్మన్ అంజిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.


ఇంటి నిర్మాణానికి సిమెంట్, ఇసుక అందజేసిన జెడ్పీటీసీ

మల్లికార్జున ఖర్గేకు సన్మానం

ఇబ్రహీంపట్నం: చేవెళ్ల ప్రజాగర్జన సభకు హాజరై ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆదివారం నోవాటెల్ హోటల్‌లో జిల్లా నాయకుడు ఇసి చంద్రశేఖర్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి, బొకె ఇచ్చి సన్మానించారు. కార్గే విడుదల చేసిన ఎస్సీ, ఎస్టీల డిక్లరేషన్ గురించి కొనియాడారు. అనంతరం అతనిని అభినందించారు. వచ్చే ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కార్గేను కోరారన్నారు.


వినతిపత్రం ఇస్తున్న చంద్రశేఖర్‌గౌడ్

రోడ్డంతా.. గుంతలమయం

- ఇబ్బందుల్లో వాహనదారులు
- సీసీ రోడ్డుపై పగుళ్లు
- ప్రమాదాలకు నెలవుగా మారిన రహదారి


ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట సీసీ రోడ్డుకు ఏర్పడిన గుంత


దర్గా ఎదుట పాడైన రహదారి

యాచారం: అది నాగార్జునసాగర్-హైదరబాద్ రహదారి. యాచారం మండల కేంద్రంలోని సీసీ రోడ్డుపై ప్రయాణం నరకంగా మారింది. పలు చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. గత ఐదేళ్ల క్రితం యాచారం పీఏసీఎస్ కార్యాలయం నుంచి గాండ్లగూడెం వరకు రోడ్డుకు ఇరువైపులా వైట్ సీసీ రోడ్డు వేశారు. అప్పుడు ఆ రోడ్డుకు 25 ఏళ్ల వరకూ డోకా ఉండదని రోడ్డు భవనాల శాఖ అధికారులు, స్థానికులు అనుకున్నారు. కానీ పదేళ్లు కూడా పూర్తి కాకుండానే సీసీ రోడ్డుపై పలు చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. వాహనదారులు ఆవైపుగా వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు చెబుతున్నారు. సీసీ రోడ్డుపై దాదాపు 10 చోట్లకు పైగా గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా తయారైంది. ఇక్కడ నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. గుంతలు ఉన్న చోట వాహనాలు అదుపు తప్పుతున్నాయి, ప్రమాదాలు సంభవిస్తున్నాయి. నిత్యం ఎదో ఒక చోట అక్కడ ఉన్న గుంతలో వాహనాలు పడి ప్రమాదాలకు నెలవుగా మారింది. రోడ్డు భవనాల అధికారులు వెంటనే స్పందించి గుంతల పడిన సీసీ రోడ్డుపై మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు.